క్లుప్తంగా

విగ్రహ ప్రతిష్ఠాపనకు తరలిరావాలి



శాయంపేట : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 5వ తేదీన విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన పత్రికలను బీఆర్‌ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, జర్నలిస్టులకు, అధికారులకు శనివారం ఆమె అందించారు. విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవానికి తరలిరావాలని కోరారు. ఈనెల 7వ తేదీన శాయంపేట, గణపురం మండల ప్రజలకు ప్రత్యేక ఆహ్వానం ఉందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రుత్విజులు హాజరై ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన అక్షయ్‌తేజ్ ఇటీవల ప్రపంచ దేశాలు, వాటి రాజధానులు, దేశాల కరెన్సీ, పిరియాడిక్ టేబుల్‌ను కేవలం ఆరు నిమిషాల్లో తెలియపరిచి తెలుగు బుక్ ఆఫ్ రికార్డును సాధించి అవార్డు పొందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా విద్యార్థి అక్షయ్‌తేజ్‌ను శాలువాతో సన్మానించారు. పుస్తకాలు కొనుగోలు చేసేందుకు నగదు ప్రోత్సాహక బహుమతి అందించారు. ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాశ్, ఏఎంసీ చైర్మన్ మారెపల్లి నందం, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

కులవృత్తులు బలోపేతం



దామెర: బీఆర్‌ఎస్ పార్టీ హయాంలోనే కులవృత్తులు బలోపేతం అవుతున్నాయని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ గండు రాము అన్నారు. మండలంలోని సీతారాంపూర్‌లో ప్రభుత్వం 12 గొర్రెల యూనిట్లు మంజూరు చేయగా శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతీ గడపకు ప్రభుత్వ పథకాలు అందిస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి దీపిక, సర్పంచ్ శ్రీనివాస్, గ్రామాధ్యక్షుడు మైల చిన్నరాజు, యాదవ సంఘం సభ్యులు మైల మొగిలి, తుత్తురి రాజమౌళి ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కల్యాణ్ జన్మదినం


కమలాపూర్: సినీనటుడు పవన్‌కల్యాణ్ 52వ జన్మదిన వేడుకలను అంజనీపుత్ర ఫ్యాన్స్ అసోసియేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ కూడలి వద్ద పవన్ కల్యాణ్ అభిమాని గట్టు వర్షిణిగౌడ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అసోసియేషన్ మండల అధ్యక్షుడు గట్టు నారాయణగౌడ్, నాయకులు కాటం తిరుపతి, బండి గణేష్, గంధసిరి లక్ష్మణ్, జియావుద్దీన్, నాగుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌స్టేషన్ల పరిశీలన



నడికూడ: మండలంలోని వివిధ గ్రామాల్లో గల పోలింగ్‌స్టేషన్‌లను తహసీల్దార్ గుండాల నాగరాజు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ఓటరు నమోదు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. బూత్ స్థాయి అధికారులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్‌స్టేషన్‌లో ఉంటారని, 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ హేమనాయక్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..



నడికూడ: మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన మల్లవెల్లి సంతోష్ శుక్రవారం మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి కొండ సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండ మురళి ఆదేశానుసారం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మేకల చిరంజీవి, శ్రీనివాస్, సదానందం, భాస్కర్‌రావు, జంపయ్య, కుమారస్వామి, లాల్, పాషా, కుమార్, ప్రవీణ్, అనిల్, మధు ఉన్నారు.

నిరుపేదల గుండెచప్పుడు వైఎస్సార్



ఐనవోలు : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



శాయంపేటలో..



పరకాలలో..

పరకాల: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని నిరుపేదల గుండెచప్పుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి కొనియాడారు. వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ ఒంటేరు రాంమూర్తి, డీసీసీ చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి భిక్షపతి, మల్లక్‌పేట మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, మంద నాగరాజు, దావు పరమేశ్వర్, గూడెల్లి సదన్‌కుమార్, మాచవేణ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : రాష్ట్రంలోని నిరుపేదల ఎదుగుదలకు సంక్షేమ పథకాలను సృష్టించిన సృష్టికర్త దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులరల్పించారు. అనంతరం మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన మహనీయుడు వైఎస్సార్ అన్నారు. పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ, రైతుల కోసం విద్యుత్ బకాయిల మాఫీ, ఉచిత విద్యుత్, విత్తన సబ్సిడీ, రైతు రుణమాఫీ తదితర పథకాలను సృష్టించారని కొనియాడారు. నిరుపేద విద్యార్థులు కార్పొరేట్ కాలేజీలో చదువుకునేందుకు ఫీజు రియంబర్స్‌మెంట్‌కు శ్రీకారం చుట్టిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్సార్ అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మారెపల్లి కట్టయ్య, ప్రధాన కార్యదర్శులు చిందం రవి, మారెపల్లి రవీందర్, రఫీ, నాయకులు బాసాని మార్కండేయ, సదానందం, ప్రపంచరెడ్డి, రాజేందర్, రాజు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన మహానేత వైఎస్సార్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ కొనియాడారు. శనివారం మండల కేంద్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీచేశారు. జిల్లా నాయకులు రూపురెడ్డి సాయిరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సమ్మెట రాజు, మండల నాయకులు కూస చిరంజీవిరెడ్డి, కొత్తూరు సునీల్, రావుల రవికుమార్, ఎండీ రహీంపాషా, యాకర సాంబయ్య, ఇల్లందుల ఎలిషా, గ్యాదరి భాస్కర్, ప్రతాప్, వెంకటరమణ, సంపత్, కుమారస్వామి, భాస్కర్, రాజు, సాయిబాబా, రాములు, మల్లేశం, రహీంఖాన్, సతీష్, రాజయ్య, హరీష్, ప్రవీణ్, చిన్న రాజు, సంజీవ పాల్గొన్నారు.

ధర్మసాగర్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చేసిన సేవలు చిరస్మరణీయమని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ సంగాల ఇర్మియా, మండల అధ్యక్షుడు టేకుమట్ల విష్ణు అన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతిని మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొలిపాక అనిల్, నంగునూరి రాజు, బండి కుమారస్వామి, చింతల రాజు, కల్లెపు రాజు, మేకల నగేష్ యాదవ్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ధర్మసాగర్‌లో..

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం, గండ్ర దంపతుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న వీఓఏలు



కమలాపూర్‌లో..

శాయంపేట : వీఓఏలకు గౌరవ వేతనం పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించడంతో మండలంలోని వీఓఏలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో శనివారం సురేఖ మండల సమాఖ్య కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దంపతుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షురాలు బడుగు విజయ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వీఓఏలపై దృష్టి సారించడం గొప్ప విషయమన్నారు. వీఓఏలకు రూ. 3900 ఉన్న వేతనాన్ని రూ. 1100 పెంచడం సంతోషకరమన్నారు. తమ సమస్యలను సీఎంకు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ చంద్రప్రకాష్, ఉపసర్పంచ్ సుమన్, వీఓఏల మండల కార్యదర్శి దూదిపాల లావణ్య, కోశాధికారి కొండా సరిత, సుధాకర్, ప్రభాకర్, రాజు, హైమావతి, రాజేశ్వరి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్: వీఓఏలకు వేతనాలు పెంచడాన్ని హర్షిస్తూ సాయికృప మండల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సీఎం కేసీఆర్ తమ సమస్యను అర్థం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. డిమాండ్లు నేరవేర్చేందుకు సహకరించిన రాష్ట్ర మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షురాలు సుజాత, ఉపాధ్యక్షురాలు రమ, కార్యదర్శి జ్యోతి, కోశాధికారి భారతి, సహాయ కోశాధికారి విజయ, గౌరవ అధ్యక్షురాలు సరోజన, వీఓఏలు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర అమృతోత్సవ సమితి ర్యాలీ



పరకాల: నిజాం స్వాతంత్య్ర అమృతోత్సవ సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి వీహెచ్‌పీ కార్యకర్తల బుల్లెట్ వాహనాల ర్యాలీ శనివారం సాయంత్రం పరకాలకు చేరుకుంది. స్థానిక వీహెచ్‌పీ కార్యకర్తలు భారత్‌మాతాకీ జై. జై భారత్ నినాదాలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా అమరధామంలో ఏర్పాటు చేసిన నిజాం స్వాతంత్య్ర అమృతోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాన వక్త మంద శ్రీనివాస్ అమరధామంలో అమరవీరులకు నివాళులు అర్పించి మాట్లాడారు. 75 ఏళ్ల క్రితం నిజాం పాలనలో తెలంగాణలో జరిగిన ఆకృత్యాలతో పాటు నాటి పోరాట యోధుల పోరాట పటిమను తెలిపేందుకు 75వ నిజాం స్వాతంత్య్ర అమృతోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 2న పరకాలకు ప్రత్యేకత ఉండడంతో పరకాలకు వచ్చినట్లు తెలిపారు. స్వాతంత్య్ర అమృతోత్సవ సమితి నాయకులు ఐలబోయిన మురళీధర్‌గౌడ్, జంగేటి సారంగపాణి, గండ్ర శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకాంత్, వాసు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

- ఏఐసీసీ సభ్యుడు బక్క జడ్సన్ డిమాండ్



చెరువు పక్కన నిర్మిస్తున్న ప్రహరీని పరిశీలిస్తున్న జడ్సన్

ఐనవోలు: వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధి పంథిని సమీపంలోని తుమ్మల చెరువుకుంట భూమిని స్థానిక ఎమ్మెల్యే అరూరి రమేశ్ తన బినామీలతో కబ్జా చేశారని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యుడు బక్క జడ్సన్ ఆరోపించారు. శనివారం తుమ్మల చెరువు కుంట వద్దకు వెళ్లిన ఆయన కుంట స్థితిగతులను పరిశీలించారు. తుమ్మల కుంట చెరువును ఆనుకుని ప్రహరీ గోడ నిర్మించడానికి ఇరిగేషన్ శాఖ, 'కుడా' అధికారులు పర్మిషన్లు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా జడ్సన్ మాట్లాడుతూ.. స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు, రైతులతో తాను మాట్లాడగా ఎమ్మెల్యే అక్రమాలను వివరించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే రమేష్ బినామీలతో భూములను కబ్జా చేసి రకరకాల పేర్లతో వెంచర్లు నెలకొల్పుతూ ప్రజలకు ప్లాట్ల రూపంలో చెరువులను, కుంటలను, శిఖం భూములను అమ్ముతూ కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నట్లు ఆరోపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై చెరువు భూములు ఆక్రమించుకునేందుకు సహకరిస్తున్నట్లు విమర్శించారు. లేక్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు, కలెక్టర్, సీపీ వెంటనే రివ్యూ సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. మాయమవుతున్న చెరువు, కుంటలను వెలికితీసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకృతి సంపదను కాపాడేందుకు ఇప్పటికే జాతీయ మానవ వనరులు, జాతీయ జల వనరుల శాఖ, సీబీఐకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా.. వరంగల్ నగరం చుట్టూ ఉన్న చెరువులు, కుంటలు, నాళాలు, శిఖం భూములను పరిశీలించి ఆధారాలు సేకరిస్తున్నట్లు జడ్సన్ తెలిపారు.

చేనేత కార్మికుల సంబురాలు

రామన్నపేట: ప్రభుత్వ ఆర్థిక చేయూతపై చేనేత కళాకారులు, కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు స్వీట్లు పంచి శనివారం సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షుడు చిప్ప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించి, చేనేత కళాకారులకు రూ.2 వేలు, అనుబంధ కార్మికులకు రూ.వేయి చొప్పున జమచేస్తామని సీఎం కేసీఆర్, చేనేత జౌళిశాఖ మంత్రి కేటీఆర్ గతంలో ప్రకటించి ఇప్పుడు అమలు చేస్తున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడాలేని విధంగా చేనేత కళాకారులు, కార్మికుల కోసం రూ.ఐదు లక్షల జీవిత బీమా సౌకర్యం, రూ.25 వేల ఆరోగ్య బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.

5న ఉపాధ్యాయులకు సన్మానం

హసన్‌పర్తి: ఈనెల 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అరూరి గట్టు మల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీచర్స్ డే వేడుకలు నిర్వహించనున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని తన స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలోని 226 ప్రభుత్వ పాఠశాలలు, 30 గురుకుల స్కూళ్లల్లో పనిచేస్తున్న 1,989 మంది ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు వివరించారు.

మెగా డీఎస్సీ వెంటనే విడుదల చేయాలి



నిరసన దీక్ష చేపట్టిన ఎన్‌ఎస్‌యూఐ నాయకులు

కమలాపూర్: రాష్ట్రంలో 25 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీని వెంటనే విడుదల చేయాలని ఎన్‌ఎస్‌యూఐ హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు బోయిని హనుమాన్‌ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఒక్క రోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెగా డీఎస్సీలో ప్రమోషన్ల ఖాళీలను చూపాలని, ఆర్ట్, క్రాఫ్ట్ ఖాళీలను ప్రకటించాలని, ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థలను బలోపేతం చేయాలని, స్టూడెంట్స్ రేషియో కాకుండా సబ్జెక్ట్ రేషియో ప్రకారం ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం పడిగాపులు కాస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి మెగా డీఎస్సీ విడుదల చేయాలని కోరారు. నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎండీ సజ్జు నిరసన దీక్షను ప్రారంభించగా, కమలాపూర్, హుజూరాబాద్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండపు చరణ్‌పటేల్, కిరణ్‌కుమార్ నిమ్మరసం అందించి దీక్ష విరమింపజేశారు. ఎన్‌ఎస్‌యూఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ. ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శులు పర్వేజ్, అజ్మత్, మహేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జియా, నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ వాసాల శ్రీనివాస్, కమలాపూర్, జమ్మికుంట, వీణవంక మండలాల అధ్యక్షులు కుమార్, సందీప్‌చారి, అజయ్, నాయకులు అనిల్‌రెడ్డి, మనీష్, వంశీ, సాయికుమార్, అఖిల్, కిశోర్ పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే రమణారెడ్డి

శాయంపేట : రాష్ట్రంలోని నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. కొప్పుల గ్రామానికి చెందిన బొమ్మకంటి భిక్షపతి కుమారుడు గణేష్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన అతను ఆర్థికంగా ఆదుకోవాలని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని కోరారు. స్పందించిన ఆయన సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ.1, 25000 ఎల్‌ఓసీ మంజూరు చేయించి భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసీ పత్రం అందించారు. కొప్పుల నుంచి మూళ్లతాళ్ల మీదుగా పరకాలకు బీటీ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యేను స్థానిక నాయకులు కోరారు.

దొరల పాలనకు చరమగీతం పాడాలి

- తెలంగాణ పోరాట యోధులకు బీజేపీ నాయకుల నివాళి..



నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు

పరకాల: రాష్ట్రంలో నిజాం పాలనను మరిపిస్తూ దొరల పెత్తనంతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై నాటి పోరాట యోధుల స్ఫూర్తితో నేటి యువత ఉద్యమించాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. 1947 సెప్టెంబర్ 2 జరిగిన పోరాటాన్ని స్మరించుకుంటూ శనివారం పట్టణంలోని అమరధామంలో తెలంగాణ పోరాట అమరవీరులకు ఆ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం పాలన విముక్తి కోసం నాడు తెలంగాణ పోరాట యోధులు ప్రాణాలను లెక్కచేయకుండా చేపట్టిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. నిజాం పాలన విముక్తి కోసం జరిగిన పోరాటంతో మరో జలియన్ వాలాబాగ్‌గా చరిత్రకెక్కిందన్నారు. ఇలాంటి చరిత్రను రాబోయే తరాలకు తెలిసేలా మాజీ కేంద్ర మంత్రి చెన్నమనేని విద్యాసాగర్‌రావు తన తల్లి జ్ఞాపకార్థం అమరధామం నిర్మించడం గర్వంగా ఉందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత పాలకులు వ్యవహరిస్తున్న తీరుపై ప్రజల్లో వ్యతిరేకత తారాస్థాయికి చేరిందన్నారు. నాటి నిజాం పాలనను తలపిస్తున్న నేటి కేసీఆర్ సర్కార్‌కు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలవారు ఏకమై దొరల పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాటం, రజకార్ల ఆగడాలపై సమర్‌వీర్ క్రియేషన్స్‌లో నిర్మిస్తున్న రజాకార్ మూవీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ మూవీలో 1942 సెప్టెంబర్ 2 పరకాలలో జరిగిన ఘటనను ప్రజలకు చూపించేందుకు రజాకార్ మూవీ నిర్మించడం గొప్ప విషయమన్నారు. డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, సత్యనారాయణరావు, రాష్ట్ర నాయకుడు దేవునూరి మేఘనాథ్, జిల్లా నాయకుడు శ్రీనివాస్, ఆర్‌పీ జయంత్‌లాల్, పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, పట్టణ నాయకులు బాసాని సోమరాజ్, కట్టగాని శ్రీకాంత్, గాజుల నిరంజన్, కుక్కల విజయ్, ఆకుల రాంబాబు, దుబాసి వెంకటస్వామి, చందుపట్ల చిన్నజంగారెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన పీఎంశ్రీ కమిటీ



రికార్డులు పరిశీలిస్తున్న పీఎంశ్రీ బృందం

కమలాపూర్: మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను పీఎంశ్రీ నోడల్ అధికారి పుల్లా సంపత్‌కుమార్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం మల్లయ్య, స్కూల్ అసిస్టెంట్ శివప్రసాద్, పీఎం శ్రీ పరిశీలన కమిటీ సభ్యులు శనివారం సందర్శించారు. మండలంలోని ఎంపీపీఎస్ టాకీస్ ఏరియా, ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలతో పాటు గుండేడు, ఉప్పల్, శంభునిపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ఆయా పాఠశాలల్లో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం మండల నోడల్ అధికారి సంపత్ కుమార్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రైంమినిస్టర్ స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా (పీఎం శ్రీ) నూతన విద్యా విధానం 2020ని అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. అందులో భాగంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు పీఎం శ్రీ పథకం ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకానికి ఎంపిక అయ్యేందుకు మండలంలోని 13 పాఠశాలలు పోటీ పడుతున్నట్లు తెలిపారు. పీఎం శ్రీ పథకంలో ఎంపికైన పాఠశాలలను రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి పాఠశాలల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతుందన్నారు. పాఠశాలల హెచ్‌ఎంలు, పీఎం శ్రీ పరిశీలన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలి



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ధర్మసాగర్: విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో శనివారం జాతీయ సాంకేతిక విద్యా సంస్థ వరంగల్ వారు జాతీయ స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రోత్సాహక బహుమతులు సాధించారు. విద్యార్థులు వైశాలి, వైష్ణవి, హిమబిందు , సానియా, హరికృష్ణ, మహేష్, సాంబరాజు ప్రతిభ కనబర్చగా ప్రిన్సిపాల్ వారిని అభినందించారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే ప్రపంచ, సామాజిక, ఆర్థిక, సాంకేతిక, క్రీడా రంగాల్లో జరుగుతున్న మార్పుల గురించి ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని అన్నారు. కళాశాలలో నూతన ప్రవేశాలకు ఈనె 16వ తేదీ వరకు గడువు ఉందని, నాణ్యమైన ఉచిత విద్య అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జ్యోతి, మంజుల, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు



సామాజిక తనిఖీలో రికార్డులను పరిశీలిస్తున్న, చేస్తున్న డీఆర్‌డీఓ శ్రీనివాస్‌కుమార్

ఎల్కతుర్తి: ప్రజా సొమ్మును పక్కదారి పట్టించి అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఓ పీడీ శ్రీనివాస్‌కుమార్ హెచ్చరించారు. మండల కేంద్రంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 14వ సామాజిక తనిఖీ, ప్రజావేదిక శనివారం నిర్వహించారు. 2021 సంవత్సరం నుంచి 2023 మార్చి వరకు ఉపాధిహామీ ద్వారా మొత్తం రూ.3కోట్ల 21లక్షల 44వేల 386 పనులు కల్పించినట్లు వెల్లడించారు. కాగా అన్ని గ్రామాల్లో గత నెల 28 వ తేదీ నుంచి ఈనెల 2వ తేదీ వరకు తనిఖీ బృందాలు తనిఖీ చేసిన విషయాలను ప్రజా వేదికలో పీడీ దృష్టికి తీసుకువెళ్లారు. అన్ని గ్రామాల్లో జరిగిన ఉపాధిహామీ పనుల్లో అవకతవకలు జరిగినట్లు, మస్టర్లలో తేడాలు, కూలీలు పనులు చేయకున్నా వారి పేరతో డబ్బులు తీసుకున్నట్లు నిర్ధారించారు. దామెర పంచాయతీ కార్యదర్శి ఓ వ్యక్తిని సహాయకునిగా పెట్టుకుని అతనికి వేతనం ఇచ్చేందుకు కూలీల పేర మస్టర్లు వేసుకొని డబ్బులు చెల్లించినట్లు గుర్తించారు. అదే గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ కుమారుడు ఉపాధిహామీ పనులకు వెళ్లకుండా డబ్బులు తీసుకున్నట్లు తనిఖీ బృందం సభ్యులు గుర్తించారు. అన్ని గ్రామాల్లో మస్టర్లు, చేసిన పనులు, కొలతల్లో తేడాలు ఉన్నట్లు నిర్ధారించారు. తనిఖీ అనంతరం ఉపాధిహామీలో అవకతవకలకు పాల్పడిన పలువురు సిబ్బందికి రూ.7050 జరిమాన విధించినట్లు డీఆర్‌డీఓ శ్రీనివాస్‌కుమార్ వెల్లడించారు. ఉపాధిహామీ సిబ్బంది ఎలాంటి తప్పులు చేసినా సామాజిక తనిఖీలో బట్టబయలు అవుతుందని, బుద్ధిగా పనులు చేసుకోవాలని ఆయన సూచించారు. సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నట్లు తెలిస్తే ప్రజలు తమకు తెలుపాలని కోరారు. ఎంపీపీ మేకల స్వప్న, ఏపీడీ రవి, అంబుడ్స్‌మన్ వేణుగోపాల్, డీవీసీ నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ నగేష్, ఎంపీడీఓ సునీత, ఏపీఓలు విజయలక్ష్మి, అనిత, ఎంపీఓ రవి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.